**తెలంగాణా రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టి స్ రెడ్ కో - TSREDCO) వారు చేపడుతున్న తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ (టి ఎస్ ఎక - TSECA) - 2023 కొరకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది**

భారత ప్రభుత్వము శక్తి/ ఇంధన సమృద్ధతా చట్టం 2001ని (EC-ACT 2001) ప్రవేశపెట్టడం జరిగిన విషయం అందరికి తెలిసిందే. ఈ చట్టం ద్వారా బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషిఎన్సీ (బి ఇ ఇ - BEE) ని స్థాపించి శక్తి/ఇంధనం పొదుపుపై అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవారు ఈ చట్టానికి అనుగుణంగా కార్యక్రమాలను బి ఇ ఇ వారి సంప్రదింపులతో చేపట్టడానికి గానూ తెలంగాణా రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థను (టి స్ రెడ్ కో) నియమించినారు. టి స్ రెడ్ కో మరియు బి ఇ ఇ సంయుక్తంగా శక్తి/ఇంధనం పొదుపుపై తెలంగాణ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారు.

తెలంగాణా ప్రభుత్వం వారు రాష్ట్రంలో శక్తి/ఇంధనం పొదుపు చేసిన అనేక రంగలవారికి ప్రోత్సాహకంగా ప్రతి సంవత్సరం ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా టిస్-రెడ్ కో ద్వారా తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ (టి ఎస్ ఎక) ప్రధానోత్సవ కార్యక్రమం జరుపుతున్నారు. టి ఎస్ ఎక-2023 (TSECA-2023) కు సంబంధించి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం డిసెంబర్ 20, 2023 రోజు నిర్వహించబడుతుంది.

2023 సంవత్సరానికి గాను టి ఎస్ రెడ్ కో వారు కింద చూపబడిన కేటగిరిలలో టి ఎస్ ఎక-2023 (TSECA-2023) కు సంబంధించి దరఖాస్తులను కోరుతున్నారు. ఔత్సాహిక రంగాలవారు దరఖాస్తులను https://tsredco.telangana.gov.in/ వెబ్సైటు లో డౌన్లోడ్ చేసుకోగలరు.

- **కేటగిరి 1**: భారీ పరిశ్రమలు : వార్షిక శక్తి వినియోగం 1000 TOE పై వున్న వారు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు (థర్మల్ పవర్ ప్లాంట్స్, పేపర్, క్లోర్ ఆల్కలీ, సిమెంట్, అల్యూమినియం, ఎరువులు & వస్త్రాలు మొదలైన పరిశ్రమలు).
- **కేటగిరి 2**: మధ్యస్థ స్థాయి పరిశ్రమలు వార్షిక శక్తి వినియోగం 200 - 1000 TOE మధ్య వున్నవారు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు
- **కేటగిరి 3**: చిన్న తరహా పరిశ్రమ వార్షిక శక్తి వినియోగం 200 TOE వరకు వున్నవారు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు
- **కేటగిరి 4**: వాణిజ్య భవనాలు: ( కొత్త & రిట్రోఫిట్స్- ఇంధన పరిరక్షణ / సమర్ధత కార్యక్రమాలను అమలు చేసిన హొటళ్ళు, ఆసుపత్రులు, ఆఫీసులు మొదలైనవి ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు)
- **కేటగిరి 5**: ప్రభుత్వ భవనాలు- (కొత్త & రిట్రోఫిట్స్- ఇంధన పరిరక్షణ / సమర్ధత కార్యక్రమాలను అమలు చేసినవారు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు)
- **కేటగిరి 6**: విద్యా సంస్థ భవనాలు- (కొత్త & రిట్రోఫిట్స్- ఇంధన పరిరక్షణ / సమర్ధత కార్యక్రమాలను అమలు చేసినవారు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు (ప్రభుత్వ/ ప్రైవేట్)
- **కేటగిరి 7**: విద్యా సంస్థలు: విద్యా సంస్థలుల్లో ఎనర్జీ క్లబ్‌లు - (BEE & TSREDCO మార్గదర్శకాల ప్రకారం స్థాపించబడిన పాఠశాలల్లోని ఎనర్జీ క్లబ్‌లు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు.)
- **కేటగిరి 8**: రైల్వే స్టేషన్ భవనాలు – (ఇంధన పరిరక్షణ / సమర్ధత కార్యక్రమాలను అమలు చేసినవారు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు
- **కేటగిరి 9**: రవాణా (TSRTC బస్ డిపోలు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు)
- **కేటగిరి 10**: పట్టణ స్థానిక సంస్థలు - (మునిసిపాలిటీలు / మునిసిపల్ కార్పొరేషన్లు / నీరు మరియు మురుగునీటి బోర్డులు వంటి పట్టణ స్థానిక సంస్థలు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు)
- **కేటగిరి 11:** గ్రామ పంచాయతీలు - (గ్రామ పంచాయతీలు ఈ కేటగిరిలో దరఖాస్తు చేసుకోవచ్చు)

దరఖాస్తులను తేదీ **నవంబర్ 25, 2023 సా 5:00 గం లోగా** "వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్" - టి స్ రెడ్ కో, డోర్ నం: 6-2-910, విశ్వేశ్వరయ్య భవన్, 2వ అంతస్తు, ఖైరతాబాద్, హైదరాబాద్ కు పోస్ట్ లేదా కొరియర్ లేదా వ్యక్తిగతంగా లేదా tsecawards@gmail.com కు ఇమెయిల్ ద్వారా పంపగలరు. మరింత సమాచారం కొరకు tsredco.telangana.gov.in వెబ్సైటును సందర్శించగలరు.

ఇట్లు

వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

తెలంగాణా రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ